18వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
గురువారం 9 జనవరి 2025
పేజీలు 8

## రేషన్ సమాచారం

# లీక్?

పుష్ప సినిమాను తలపించిన సీన్

- నిముషాల్లోనే గోడౌన్‌లో బియ్యాన్ని మాయం చేసిన మాఫియా
- ముస్తాబాద్.. సూరంపల్లి సమీపంలోని గోడౌన్‌లో అక్రమ రేషన్‌పై అధికారులకు పక్కా సమాచారం
- తమ సిబ్బందితో వెళ్లిన రెవెన్యూ, సివిల్ సప్లై, పోలీసు యంత్రాంగం
- ఒక్క బియ్యం గింజ దొరగకపోవడంపై అనుమానాలు ?
- మాఫియాకు అధికారులు వస్తున్నారన్న సమాచారం ముందుగానే అందిందా?

విచారణ చేపడితే వెలుగులోకి పూర్తి విషయాలు

వివరాలు 2లో



### కెనాల్ రోడ్డులో అడ్డగోలు పార్కింగ్ వసూళ్లపై

# వరుస కథనాలు

- స్పందించిన వీఎంసీ ఎస్టేట్ విభాగం
- లీజుదారుడుకు నోటీసు జారీ..చర్యలకు ఆదేశం

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** కెనాల్ రోడ్డు లో పార్కింగ్ దందాపై నేటి దినపత్రిక సూర్య కథనాలు సంచలనంగా మారాయి. సదరు కాంట్రాక్టర్ భక్తుల నుంచి ఏ విధంగా ఎంతమేర వసూలు చేస్తుంది అనేది నేటి దినపత్రిక సూర్యలో కథనాలు ప్రచురించడంతో వీఎంసీ ఎస్టేట్ అధికారి స్పందించారు. కాంట్రాక్టర్ మైలవరపు వినయ్ దీపక్ కుమార్‌కు నోటీసులు జారీ చేస్తున్నామని ప్రకటన విడుదల చేశారు. అంతేకాకుండా టెండర్ నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

మిగతా 2లో




### రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారంపై

# ప్రత్యేక దృష్టిపెడుతున్నాం



- ప్రజల భూ హక్కుకు భరోసా కల్పించేలా సమస్యలకు శాశ్వత పరిష్కారం
- తక్షణమే పరిష్కారం కాని సమస్యలనూ ప్రత్యేక ప్రణాళికతో పరిష్కారానికి కృషి
- 33 రోజుల పాటు జరిగిన రెవెన్యూ సదస్సుల ద్వారా 4,813 పిటిషన్లు వచ్చాయి 2
- అర్జీల పరిష్కారంలో అప్రమత్తతతో ఉండాలని అధికారులకు ఆదేశాలు
- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

కస్టమర్లకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు.
వెంకట సాయి బిర్యానీస్, మీల్స్ & టిఫిన్స్
సీఎం రోడ్, రైతు పేట, నందిగామ.
ప్రొప్రైటర్ : ముండ్రు రంగారావు
వివాహాది శుభకార్యాలకు వెజ్ అండ్ నాన్ వెజ్ రుచికరమైన వంటకాలతో క్యాటరింగ్ చేయబడును.




కస్టమర్లకు, పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి
శుభాకాంక్షలు.




PNR రెసిడెన్సీ (లగ్జరీ రూమ్స్)
ప్రొప్రైటర్: పెనుమచ్చు నరసింహారావు
శ్రీ విజయ దుర్గ రెస్టారెంట్
ప్రొప్రైటర్: ఉదారపు నవనీత్
టీడీపీ కళ్యాణ మండపం ప్రక్కన, విజయటాకీస్ రోడ్డు, నందిగామ.

కస్టమర్లకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలతో..




విజయదుర్గ నాగిరెడ్డి గారి భోజన హోటల్
చైతన్య కాలేజీ కాంప్లెక్స్, ఫైర్ స్టేషన్ పక్కన, నందిగామ.
నోట్: గత 20 సంవత్సరాలుగా నందిగామ ప్రజల ఆదర అభిమాన మన్ననలు పొందిన నాగిరెడ్డి గారి హోటల్ కుడిపైపు చైతన్య కాలేజీ కాంప్లెక్స్ లో మార్చబడినది
మావద్ద వెజ్ అండ్ నాన్ వెజ్ క్యాటరింగ్ సౌకర్యం కలదు.

(మొదటిపేజీ తరువాయి)

## కెనాల్ రోడ్డులో అడ్డగోలు పార్కింగ్ వసూళ్లపై వరుస కథనాలు

అయితే సదరు కాంట్రాక్టర్ వీఎంసీ అధికారులపై రాజకీయ ఒత్తిళ్లు తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా కెనాల్ రోడ్డు వినాయకుని గుడి వద్ద మాత్రమే వీఎంసీ టెండర్ దారుడికి కేటాయించింది. అయితే గత కొద్ది రోజులుగా దర్గా పక్కన కెనాల్ ను ఆనుకొని ఉన్న ఖాళీ ప్రదేశం ప్రాంతాన్ని ఆక్రమించుకొని యధేచ్ఛగా దందా నిర్వహిస్తున్నా అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించారన్న ఆరోపణలు వినిపించాయి. అయితే ఇప్పటికైనా వీఎంసీ అధికారుల స్పందనతో రేపటి నుంచి ఏం జరగబోతుందనేది చూడాలి మరి.

## గోదాదేవికి పిండి దీపాలు సమర్పణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా స్థానిక గీతా మందిరంలో బుధవారం గోదాదేవి అమ్మవారికి పిండి దీపాలను సమర్పించారు. తిరుప్పావై లోని 24వ పాశురాన్ని భక్తులు పఠనం చేసి పిండి దీపాలను ఊరేగింపుగా మందిర ప్రదక్షణ చేసి గోదాదేవి ఎదుట సమర్పించారు. తొలుత అమ్మవారికి అభిషేకము, విశేష పూజలు చేసి దివ్యంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు సామూహికంగా శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పఠనం చేయగా అమ్మవారికి కుంకుమ పూజలు, సువర్ణ పుష్పాలతో పూజలు చేశారు. అనంతరం అర్చకులు దీవి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో భక్తులకు మంత్రపుష్పం, తీర్థప్రసాదాలను వితరణ చేశారు. లక్ష్మీ తాయారమ్మ, క్షోణిజ, కుముధవల్ల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## తుఫాన్ స్మారక స్తూపం ఎత్తు పెంచి ఫెన్సింగ్ వేయాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మండల రెవెన్యూ కార్యాలయంలో తుఫాను బాధితుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్తూపం ఎత్తు పెంచి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మునగాల బాలకృష్ణ రావు కోరారు. బుధవారం బాలకృష్ణ రావు విలేకరులతో మాట్లాడుతూ తుఫాను మృతులు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన స్తూపం రాబోవు తరాలకు తెలిసే విధంగా స్తూపం వద్ద మెరక పనులు చేపట్టి స్తూపాన్ని ఎత్తుగా నిర్మాణం చేపట్టి చుట్టూ ఫెన్సింగ్ వేసి మంచి వాతావరణం కల్పించాలని,సాయంత్రం సమయంలో నలుగురు కూర్చునే వెసులుబాటు కల్పించాలని కోరారు. ఆయనతోపాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కోడూరులో కాపు సంక్షేమ భవనం నిర్మించాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కోడూరులో కాపు సంక్షేమ భవనం నిర్మించాలని కోరుతూ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కి వినతి పత్రం సమర్పించారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో కోడూరు కాపు నాయకులు ఎమ్మెల్యే మండలిని కలిసి మండల కేంద్రమైన కోడూరులో కాపు సంక్షేమ భవనం నిర్మించాలని కోరారు. స్పందించిన మండలి త్వరలోనే నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బడే వెంకటేశ్వరరావు, కోట రంగరాజ పెరుమాళ్ళు, బడే మధు, జరుగు నారాయణ రావు, బండె గోపాలకృష్ణ, వర్దినీడు వెంకటేశ్వరరావు, కూనపరెడ్డి లక్ష్మణ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నందివాడ నుంచి 50 మంది జనసేనలో చేరిక



**గుడివాడ, మేజర్ న్యూస్:** నందివాడ మండలం నుంచి బెజ్జవరపు ప్రసాద్, బెజ్జవరపు నాగమణి, సానా ప్రసాద్తో పాటు మరో 47మంది బుధవారం గుడివాడ కార్యాలయంలో జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ వీరికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ జనసేన పార్టీని గ్రామ స్థాయిలో కూడా మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. జనసేన సిద్ధాంతాలు నచ్చి పార్టీ లోకి వచ్చిన వారందరికీ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, బుడమ రాజు, గుండు వెంకట్రావు వై. శ్రీనివాస రావు, పరీఫ్, నరసయ్య, వెంకటేష్, భాను, తోట వెంకటేష్, వీరమహిళా సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ సమాచారం లీక్?

**నిముషాల్లోనే గోడౌన్‌లో బియ్యాన్ని మాయం చేసిన మాఫియా**

**పుష్ప సినిమాను తలపించిన సీన్**

**ముస్తాబాద్..సూరంపల్లి సమీపంలోని గోడౌన్‌లో అక్రమ రేషన్‌పై అధికారులకు పక్కా సమాచారం**

**తమ సిబ్బందితో వెళ్లిన రెవెన్యూ, సివిల్ సప్లై, పోలీసు యంత్రాంగం**

**ఒక్క బియ్యం గింజ దొరగకపోవడంపై అనుమానాలు ?**

**మాఫియాకు అధికారులు వస్తున్నారన్న సమాచారం ముందుగానే అందిందా?**

**విచారణ చేపడితే వెలుగులోకి పూర్తి విషయాలు**



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** పుష్ప సినిమాను తలపించింది రేషన్ మాఫియా బియ్యాన్ని మాయం చేసిన తీరు. పుష్ప సినిమాలో గంధపు చెట్లను నరికిన దుంగలను పట్టుకునేందుకు తన సిబ్బందితో కలిసి వెళ్లాడు పోలీస్ అధికారి. కాని హీరోకి ముందుగానే సమాచారం రావడంతో ఒక్క గంధపు దుంగ లేకుండా మొత్తం నదిలో విసిరేస్తాడు. పోలీసులు వచ్చేసరికి ఒక్క గంధపు చెట్టు కనబడదు. సేమ్ సీన్ గన్నవరం రూరల్ పరిధిలో చోటుచేసుకుంది. ముస్తాబాద్.. సూరంపల్లి రోడ్డులోని ఓ గోడౌన్‌లో పెద్దమొత్తంలో అక్రమంగా రేషన్ నిల్వ ఉన్నట్లు అధికారులకు సమాచారం అందింది. అంతే వెంటనే సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీసులు అధికారులు అలెర్ట్ అయ్యారు. హుటాహుటిన గోడౌన్ కు చేరుకొని మొత్తం పరిశీలించారు. కాని ఒక్క బియ్యం గింజ దొరకలేదు. అయితే ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ గా మారింది. ప్రధానంగా రేషన్ మాఫియా రెచ్చిపోతుంది. పేదల బియ్యాన్నే టార్గెట్ చేసి మరీ కోట్లకు పడగలెత్తుతున్నారు. సందులు, వీదుల్లో బియ్యాన్ని సేకరించి ఒక ప్రదేశంలో చేర్చి అక్కడ నుంచి గోడౌన్, గోడౌన్ నుంచి బడా ముఠా కు పంపిస్తారనేది బహిరంగ రహస్యం. అయితే ఇక్కడ అధికారుల పాత్ర ఉందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. తాజాగా సూరంపల్లి..ముస్తాబాద్ రోడ్డులో ఓ గోడౌన్ కేంద్రంగా యధేచ్ఛగా రేషన్ వ్యాపారం జరుగుతుందని ప్రచారం జరుగుతుంది. దీంతో అలెర్టైన అధికారులు ఆ గోడౌన్ పై పూర్తి నిఘా పెట్టారు. దీంతో గోడౌన్ కు సరుకు వచ్చిందని అధికారులకు సమాచారం రావడంతో హుటాహుటిన గోడౌన్ కు చేరుకున్న సివిల్ సప్లై, రెవెన్యూ, పోలీసు అధికార యంత్రాంగం ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. అక్కడ ఒక్క బియ్యం గింజ దొరకకపోవడంతో చేసేదేమీ లేక వెనుతిరగాల్సిన పరిస్థితి. అయితే ప్రస్తుతం ఇదే చర్చనీయాంశంగా మారింది. అధికారులకు వచ్చిన సమాచారం రేషన్ మాఫియాకు ఎవరిద్వారానైనా వెళ్లిందా... ఈ సమాచారంతోనే గోడౌన్ ఖాళీగా ఉందా అనేదానిపై గోడౌన్ యజమానిని విచారిస్తే సిండికేట్ మాఫియా గుట్టురట్టవడంతో పాటు పూర్తి విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# రేపు శ్రీకాకుళేశ్వర స్వామి ఉత్తర ద్వార దర్శనం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని శ్రీకాకుళంలో వేంచేసి ఉన్న (ఆంధ్రమహావిష్ణు) శ్రీకాకుళేశ్వర స్వామి వారు రేపు 11:16 ని"కు ఉత్తర దార దర్శనం ద్వారా భక్తులకు దర్శనం ఇస్తున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 4 గం"కు సహస్రనామార్చన, 04 -08 ని"లకు ఆస్థాన పూజా కార్యక్రమం 10 - 16 నిలకు స్వామివారు ఉత్తర ద్వారా దర్శనం ద్వారా భక్తులు దర్శనం. అనంతరం గరుడ వాహనంపై గ్రామోత్సవం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 1 - 00 గం"కు స్వామివారి తీర్థ ప్రసాద వినియోగము. సాయంత్రం 6-00 నిత్య పూజా కార్యక్రమం తీర్థ ప్రసాద వినియోగం, 8-00గం"కు రాజాధిరాజా వాహనంపై గ్రామోత్సవం జరుగుతుందని ప్రతి ఒక్కరూ దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందాయని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు. ఆయనతోపాటు ఆలయ కార్యనిర్వహణాధికారి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెడుతున్నాం



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు జరిగాయని.. జిల్లాలో జరిగిన సదస్సుల్లో మొత్తం దాదాపు 4,813 పిటిషన్లు వచ్చాయని, ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టి ఇప్పటికే 1,819 అర్జీలను పరిష్కరించడం జరిగిందని.. గడువులోగా మిగిలిన వాటి పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చివరి రోజు జరిగిన గూడూరుపాడు రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) స్టాల్ కార్యకలాపాలను పరిశీలించారు. అదేవిధంగా ప్రభుత్వ భూముల రిజిస్టర్, రెవెన్యూ సదస్సుల మినిట్స్ రిజిస్టర్, ఎండోమెంట్ భూములు, అసైన్‌మెంట్ భూములు తదితర వివరాలను పరిశీలించారు. గ్రామస్తులు అందించిన పిటిషన్ల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. సదస్సుకు హాజరైన ప్రతిఒక్కరినీ పలకరించి సమస్యలు ఏవైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత డిసెంబర్ 6న రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయని.. బుధవారం వరకు షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, సమాచారమిస్తూ సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. వీటిలో ఎఫ్ లైన్ (బౌండరీ డీమార్కేషన్), ఇనామ్స్, అసైన్‌మెంట్ ల్యాండ్స్, భూ సేకరణ, రీసర్వే, ఆక్రమణలు, 22ఏ తదితరాలకు సంబంధించిన పిటిషన్లు వచ్చాయన్నారు. భూ హక్కుకు భరోసా కల్పిస్తూ భూ సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించడం జరుగుతోందన్నారు. భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు.. ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య పరిష్కరించాలనే ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా సదస్సులను విజయవంతంగా నిర్వహించినట్లు వివరించారు. ప్రజల వద్దకే ప్రభుత్వం వెళ్లి సమస్యలను తెలుసుకొని, పరిష్కరించే విధంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎస్ఎల్ఏలోగా సమస్యలను పరిష్కరిస్తున్నామని, అదేవిధంగా కుటుంబ తగాదాలతో కొన్ని, మరికొన్ని కోర్టుల పరిధిలో ఉన్నాయని వివరించారు. కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కారం కాకపోయినా ప్రత్యేక ప్రణాళికతో వాటి పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు.

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి:**

భూ వివాదాలు లేని గ్రామాలు లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సదస్సులు నిర్వహించిందని.. వీఆర్వో, తహసీల్దార్, సర్వేయర్ తదితర క్షేత్రస్థాయి అధికారులు అర్జీల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు, రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. సదస్సుల్లో భాగంగా గ్రామస్థులు కోరిన భూ రికార్డుల వివరాల పత్రాలను కలెక్టర్ లక్ష్మీశ అందజేశారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు, గుంటుపల్లి సర్పంచ్ బి.కవిత తదితరులు పాల్గొన్నారు.

### ‘ఇండస్‌ఫుడ్ 2025’లో తెనాలి డబుల్ హార్స్ గ్రూప్

# గ్రామీణ ఆహార పదార్థాల ప్రదర్శనే లక్ష్యం




**విజయవాడ, జనవరి 8, మేజర్ న్యూస్ :** ఢిల్లీ ఇండియా ఎక్స్‌పోజిషన్ మార్ట్‌లో జరిగిన ‘ఇండస్‌ఫుడ్ 2025’లో ప్రీమియం వంట సామాగ్రి ఉత్పత్తుల్లో అగ్రగామి తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ పాల్గొంది. ఈ ఎక్స్‌పో జనవరి 8న ప్రారంభమైంది. ఈనెల 10వ తేదీ వరకు జరగనుంది. ఈ ఎక్స్‌పోలో 20 దేశాల నుంచి ఆహార ప్రాసెసింగ్ సంస్థలు, 1,800 పైగా ప్రదర్శకులు, 5,000 పైగా అంతర్జాతీయ కొనుగోలుదారులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మోహన్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ఆహార పదార్థాలను ప్రపంచానికి పరిచయం చేయడంలో ఈ వేదిక కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఇండస్‌ఫుడ్ మన గ్రామీణ ఆహార సంస్కృతి గొప్పతనాన్ని, సంప్రదాయాలను ముందుకు తీసుకువెళ్ళే అవకాశాన్ని అందిస్తుందని చెప్పారు. ఇది మన గ్రామీణ వైద్యాన్ని గ్లోబల్ మార్కెట్లకు తీసుకువెళ్ళే ప్రస్థానంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. గత రెండేళ్లుగా ఇండస్‌ఫుడ్‌లో పాల్గొంటున్నామని తెలిపారు. ఆరోగ్యంపై మక్కువ కలిగిన వినియోగదారులు, భోజనప్రియులను ఆకట్టుకునే ఉత్పత్తులను ఈ అంతర్జాతీయ వేదిక ద్వారా ప్రదర్శించామని చెప్పారు. గ్రామీణ ఆహారాన్ని, పోషక విలువను అంతర్జాతీయ భోజనాల్లోకి తీసుకురావడమే మా లక్ష్యమని తెలిపారు.

**తెనాలి డబుల్ హార్స్ గురించి..**

తెనాలి డబుల్ హార్స్ 2005లో స్థాపించబడింది. తెనాలి డబుల్ హార్స్ నాణ్యతతో కూడిన ఉత్పత్తులను అందిస్తుంది. అత్యుత్తమ ఉరద్ గోటా, ఉరద్ డాల్‌ను అందించడం ద్వారా ప్రతి గింజలో నమ్మకం, సంతృప్తిని కల్పించడానికి కట్టుబడి ఉంది. పప్పుల పరిశ్రమలో నమ్మకమైనదిగా పేరుగాంచింది. తెనాలి డబుల్ హార్స్ రైతులు, ప్రాసెసర్లు, గిడ్డంగి నిర్వహకులు, విక్రేతల ప్రయోజనాలను కాపాడటంలో ముందుంది. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు అత్యుత్తమ నాణ్యత కలిగిన పప్పులను అందించడంపై దృష్టి పెట్టడం వల్ల పంపిణీ నెట్‌వర్క్‌లో విశేష పురోగతిని సాధించాం. ఇది వినియోగదారుల ప్రియమైన ఎంపికగా గుర్తింపు పొందింది. తెనాలి డబుల్ హార్స్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంది. వివిధ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటుంది. నాణ్యత, నమ్మకం, సామాజిక బాధ్యత పట్ల దృఢ నిబద్ధతతో తెనాలి డబుల్ హార్స్ పరిశ్రమలో కొత్త ప్రమాణాలను సృష్టిస్తుంది. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9963980259/ 9985310069.

# టీజీబీసీఎల్‌కు యునైటెడ్ బేవరేజెస్ సరఫరా నిలుపుదల

**విజయవాడ మేజర్ న్యూస్ :** తెలంగాణలో గణనీయంగా పేరుకుపోయిన నష్టాలతో పాటుగా కొనసాగుతున్న నిర్వహణ నష్టాల కారణంగా తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్)కు సరఫరాలను వెంటనే నిలిపివేయాలని తాము నిర్ణయించుకున్నామని యునైటెడ్ బేవరేజేస్ లిమిటెడ్ (యుబీఎల్) ప్రతినిధి తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా నిరంతర ప్రయత్నాలు చేస్తున్నప్పటకీ తమ ఉత్పత్తులకు అందించే బేస్ ధరలలో పెరుగుదల లేదని, దీని ఫలితంగా నష్టాలు పెరిగిపోయి, రాష్ట్రంలో మా కార్యకలాపాలు నిర్వహించలేని రీతికి చేరాయన్నారు. తమ వాటాదారులందరి ప్రయోజనాలను కాపాడటానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని, ప్రతి బీర్ నూ నష్టానికి విక్రయించాల్సి రావటంతో, తమ కార్యకలాపాలను కొనసాగించడం భరించలేనిదిగా మారిందన్నారు. అదనంగా, టీజీబీసీఎల్ కి చేసిన సరఫరాలకు గానూ బకాయిలు విపరీతంగా పేరుకుపోవడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేశాయన్నారు. బ్రూవర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బిఎఐ) పరిశ్రమ వ్యాప్త సవాళ్లకు సంబంధించి పరిష్కారాల కోసం ప్రభుత్వానికి అనేక మార్లు అభ్యర్థనలు చేసిందని, ద్రవ్యోల్బణానికి తగినట్లుగా ధరల పెంపును కోరింది, కానీ దురదృష్టవశాత్తు, నేటికీ ఎటువంటి పరిష్కారం లభించలేదన్నారు. ఈ క్లిష్ట సమయంలో తమ ఉద్యోగులకు మద్దతు ఇవ్వడానికి తాము కట్టుబడి ఉన్నామని, వారి కృషిని ఎంతో అభినందిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆదాయానికి ఏటా రూ. 4,500 కోట్ల కంటే ఎక్కువ తమ కంపెనీ అందిస్తుంది. ఆర్థిక ఒత్తిళ్లు పెరుగుతున్నప్పటికీ, వినియోగదారులు, కస్టమర్‌లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి నిబద్ధతతో మా బీర్ నిరంతరాయ సరఫరాను తాము చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, జీవనోపాధిని కాపాడేందుకు, ఆర్థిక స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి తమ ఉత్పత్తుల యొక్క నిరంతర లభ్యత కోసం కలిసి పనిచేయాలని తాము కోరుకుంటున్నట్టు చెప్పారు.



## బాధితుల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే వసంత

**జి కొండూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజావేదికలో కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం పాల్గొన్నారు. బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అందరి సమస్యలను ఓపిగ్గా విని, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపుతానని బాధితులకు భరోసా ఇచ్చారు. ఆయా అర్జీలను సమస్యను బట్టి ఆయా శాఖలకు పంపుతామని పేర్కొన్నారు. మాజీమంత్రి పీతల సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## విమానాశ్రయ రైతులకు పెండింగ్ కౌలు పైకము చెల్లించాలి



**గన్నవరం, జనవరి 8, మేజర్ న్యూస్ :** గన్నవరం ఎయిర్ పోర్ట్ విస్తరణకు. భూములిచ్చిన రైతులకు పెండింగ్ కౌలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విమానాశ్రయం ఎదుట ఐటీ పార్క్ రోడ్డులో అందోళన జరిపారు. గన్నవరం విమానాశ్రయ విస్తరణకు కేసరపల్లి అజ్జంపూడి, బుద్ధవరం, అల్లాపురం, చిన్న అవు టపల్లి గ్రామాల నుండి 2015 లో 850 ఎకరాలు తీసుకున్నట్లు తెలిపారు. దీనికి ప్రతి ఫలముగా అమరావతి రాజధానిలో ఒక ఎకరమునకు 1450 చదరపు గజాలు ఇచ్చారని అనగా 1000 చ”గ”లు రెసిడెన్షియల్ 450 చ?గ?లు కమర్షియల్ ప్లాట్లు లాటరీ ద్వారా కేటాయించినారని చెప్పారు. ఇంకను కొంతమందికి లాటరీ కూడా తీయలేదనీ ప్లాట్లు కూడా రిజిష్టరు చేయలేదన్నారు. మిగతా వారికి కూడా లాటరీ తీసి ప్లాట్లు రిజిష్టరు చేసి ప్లాట్లు అభివృద్ధి చేసి వాటికి మౌలిక సదుపాయములు కల్పించి రైతులకు ఇవ్వాలన్నారు. అదేవిధంగా 2015 సెప్టెంబర్1 నుండి రావలసిన వార్షిక కౌలు పైకము 2024 సెప్టెంబర్ 1 వరకు 10 సంవత్సరాలు పూర్తిగా చెల్లించాలని కోరారు. ఈ కౌలు పైకము అందక రైతులు చాలా ఇబ్బందులు పడుచున్నట్లు తెలిపారు. రైతుల కష్ట, నష్టాలను పరిశీలించి పెండింగ్ కౌలు నగదు రైతుల ఖాతాలలో జమ చేయించాలన్నారు. గన్నవరంలోని సి.ఆర్.డి.ఎ ఆఫీస్ ను తీసివేసారాని, మరలా నియమించాలని విన్నవించారు. ఎంఆర్ఓ, ఆర్డిఓ ఆఫీసులకు సంబంధం లేకుండా సిఆర్డిఏ లో పని జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో రైతులు, ప్లాట్లు కోల్పోయిన వారు పాల్గొన్నారు.

**హెల్త్ కార్డ్స్ ఇవ్వాలి.. శంకరావు, రైతు.**

అమరావతి రైతులకు ఇచ్చినట్టే! ‘ హెల్త్ కార్డ్స్ మా రైతులందరికీ ఇప్పించాలి. రైతులకు కౌలు. సిఆర్డిఏ ద్వారా ఆన్లైన్ పేమెంట్ చేయాలి. ఆరు ఏళ్ళుగా నగదు పెండింగ్ పెట్టారు. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. ముఖ్యంగా తమకు కేటాయించిన సి ఆర్ డి ఏ లోని ప్లాట్లను శుభ్రం చేసి అభివృద్ధి చేయాలి. రైతుల బాధను అర్థం చేసుకోవాలి.. నాయని ప్రభాకర్ రావు, రైతు. గన్నవరం విమానాశ్రయ విస్తరణకు భూములిచ్చిన రైతులు బాధలను అర్థం చేసుకోవాలి. ఏళ్ల తరబడి ప్లాట్లు రాలేదు. కౌలు పరిస్థితి అలాగే ఉంది. కొంత మందికి ప్లాట్లు ఇచ్చారు అనుకుంటే కౌలు పడడం లేదు, ప్రభుత్వం న్యాయం చేస్తుందని భావిస్తున్నాం.

SBI MUTUAL FUND
A PARTNER FOR LIFE

## ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ చిన్న మొత్తంతో సంపద

**విజయవాడ మేజర్ న్యూస్ :** సంపద సృష్టించడానికి చిన్న మొత్తంతో పెట్టుబడి ప్రారంభించడం, స్థిరంగా పెట్టుబడి కొనసాగించడం, క్రమశిక్షణతో ఉండటం అవసరం. నేటి ఆర్థిక రంగం ఎంచుకునేందుకు ఎన్నో ఎంపికలు అందిస్తోంది. వాటిలో ప్రముఖమైనది సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ (ఎస్ ఐ పి) ద్వారా మ్యూచువల్ ఫండ్స్. సంపద పెంచుకోవడానికి ఒక శక్తిమంతమైన, సులభ విధానం. ఆర్థిక సుస్థిరత, సంపద సృష్టి అన్నది కీలకమైన నేటి ప్రపంచంలో దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలు సాధించడం, ముఖ్యంగా పరిమిత వనరులతో మొదలుపెట్టడం భయంగొల్పుతుంది, ఈ పరిస్థితుల్లో సులభతరమైన, ప్రభావవంతమైన చక్కని ఎంపికగా నిలుస్తాయి. ఉదాహరణకు సగటు వార్షిక రాబడి రేటు 12.62 శాతం ఉంటుందనే అంచనాతో ప్రతీ నెలా రూ.5,000 చొప్పున ఈక్విటీ మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెడితే అది 12 ఏళ్లకు రూ.15.88 లక్షలవుతుంది, అదే 30 ఏళ్లు అయితే రూ.1.73 కోట్లకు పెరుగుతుంది. అతి స్వల్పమొత్తం నెలకు రూ.500లతో పెట్టుబడి పెట్టే అవకాశాన్ని ఎస్ఐపి కల్పిస్తాయి. సంపద సృష్టికి ప్రారంభంలోనే పెద్ద మొత్తం అవసరమనే అపోహలను ఇది పటాపంచలు చేస్తుంది.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభా పురస్కారాలు



**గన్నవరం, జనవరి 8, మేజర్ న్యూస్ :** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గన్నవరం వారి ఆధ్వర్యంలో గన్నవరం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభా పురస్కారాలు 6,7,8,9, తరగతులు విద్యార్థులకు మొదటి స్థానము, ద్వితీయ స్థానము సాధించిన విద్యార్థులకు 1000 రూపాయలు నగదు బహుమతి, ప్రశంసా పత్రము, మెమొంటో ద్వితీయ స్థానం వారికి 500 రూపాయలు నగదు, ప్రశంసా పత్రములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దావాజీ గూడెం, జడ్.పి.హెచ్.ఎస్ బాలికలు గన్నవరం, జడ్పీహెచ్ఎస్ బాలురు గన్నవరం, జడ్.పి.హెచ్.ఎస్ గొల్లనపల్లి, జడ్పీహెచ్ఎస్ సూరంపల్లి, డాక్టర్ బి ఆర్అంబేద్కర్ గురుకుల పాఠశాల, వీరపనేని గూడెం, జడ్పీహెచ్ఎస్‌లలో పురస్కారాలు అందజేయు కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు మదుపల్లి బాలకృష్ణమూర్తి కార్యదర్శి కర్రా వరప్రసాద్, సహాయ కార్యదర్శి వీసం ప్రసాదరావు, మానవతా విద్యా డైరెక్టర్ సయ్యద్ లాల్, సభ్యులు గన్నే వెంకట్రావు, పలగాని శివాజీ, వడ్లమూడి వెంకటేశ్వరరావు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బోరింగ్ పంపు వితరణ





**పెడన, మేజర్ న్యూస్:** శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీవిద్యార్థుల త్రాగునీరు సౌకర్యార్థం పేరిశెట్టి నాగేంద్రం కోటపైడమ్మ దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు పేరిశెట్టి నాగరవి (లైబ్రరీసైన్స్ అధ్యాపకులు) బోరింగ్ పంపును తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారని ఆ కళాశాల ప్రిన్సిపల్ కె సి యస్వీ యస్ రామారావు తెలిపారు. ఈ మేరకు ఈ బోరింగ్ పంపును బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సమయంలో తల్లిదండ్రులు గుర్తుగా నాగరవి, వారి కుటుంబ సభ్యులు కళాశాల లో విద్యార్థులకు త్రాగునీటి వసతికల్పించడం ఆనందంగా ఉందని అన్నారు. ఎంతోవ్యయప్రయాసలతో ఏర్పాటు చేసిన త్రాగునీటి వసతిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కళాశాల లైబ్రరీసైన్స్ అధ్యాపకులు నాగరవి మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ఇంటర్మీడియట్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేసిన సందర్భంగా విద్యార్థులకు అవసరమైన వాడుకనీరు,త్రాగునీరు సమకూర్చాలనే సదుద్దేశంతో అంతేకాకుండా వాకర్స్, క్రీడాకారులు కూడా నీటివసతిని ఉపయోగించుకొని స్వాంతన పొందాలని నాగరవి ఆకాంక్షిం చారు. లైబ్రరీసైన్స్ అధ్యాపకులు సమకూర్చిన మంచి నీటి వసతికి కళాశాల ప్రిన్సిపాల్ రామారావు,అధ్యాపకులు, విద్యార్థినీవిద్యార్థుల ధన్యవాదాలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామారావు, అధ్యా పకులు కట్టా వెంకట నాగేశ్వరరావు, నిరంజనరావు, సైదా, గంగాధర్, గిరి, వెంకన్న, రాజ్యలక్ష్మి, మధులత,రాజ్యలక్ష్మి,విజయ్,శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట

### ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

**నందిగామ, జనవరి 8, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని ఏపి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో ఒకేసారి 08 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం 07 లక్షల 24 వేల 232 రూపాయల విలువైన చెక్కులను చందర్లపాడు, కంచికచర్ల, వీరులపాడు, నందిగామ మండలం, పట్టణంలోని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూనే.. మరో పక్క హార్ట్, కేన్సర్, కిడ్నీ వంటి ప్రాణాంతక వ్యాధులతో బాధపడే నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ ఫండ్ కింద నిధులు విడుదల చేస్తోందని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ఆపరేషన్ల నిమిత్తం సమయానికి ఎల్ఓసీలు అందజేస్తూ వారి ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమని, ప్రజల కష్టాల్లో అండగా నిలిచే నిజమైన మానవీయ ప్రభుత్వమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలు, క్యాసినో జూదాలకు అనుమతులు లేవు



**నందిగామ, జనవరి 8, మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా విజయవాడ సిపి రాజశేఖర్ బాబు ఆద్వర్యంలో ఎలాంటి కోడి పందాలకు, కాసినో, జూదల వంటి వాటికి ఎక్కడా అనుమతులు ఇవ్వలేదని విజయవాడ రూరల్ డిసిపి మహేశ్వర రాజు తెలిపారు. బుధవారం నాడు నందిగామ సబ్ డివిజన్ పోలీస్ అధికారి కార్యాలయం ఆవరణలో గంజాయి కేసుకు సంబంధించిన వివరాలు అందజేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ యన్టీఆర్ జిల్లాలో ఎక్కడా కూడా కోడి పందాలకు కాసినో జూదల వంటి వాటిని జరగకుండా నిరోధించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. పెనుగంచిప్రోలు లో కాసినో జూదలు ఎర్పాటు చేస్తున్నారనే వదంతులపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి గ్రామంలో ఆయా శాఖల అధికారులను కమిటీ గా ఎర్పాటు చేసి కోడి పందాలను, జూదాలను నిరోధించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే యన్టీఆర్ జిల్లాలో ఉన్న జాతీయ రహదారిపై జరుగుతున్న రోడ్ ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే వాహనదారులు ప్రయాణించే సమయంలో తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఇప్పటి వరకు వాహనాల మీద ఉన్న చలానాలను చెల్లించలాని, లేనట్లు అయితే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.

## రామినేని, తాతినేని కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**పామర్రు జనవరి 8 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్లవల్లూరు, పమిడిముక్కల మండలంలోని రెండు వేరువేరు కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా తోట్లవల్లూరు మండలం కుమ్మమూరు గ్రామంలో రామినేని కుటుంబయ్య తండ్రి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరామ ప్రసాద్, బోళ్లపాడు సర్పంచ్, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మూడే శివశంకరరావు, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, కృష్ణ డెల్టా ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్ లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం గ్రామంలో జరిగిన తాతినేని వెంకటేశ్వరరావు వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి నరేష్, వల్లూరుపల్లి గణేష్, తెలుగుదేశం నాయకులు మోటూరి వెంకటసుబ్బయ్య, మండవ బాబురావు, కొల్లిపర బాబి లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు సామూహిక పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం అభినందనీయం







**పామర్రు జనవరి 8 మేజర్ న్యూస్ :** అనాధ పిల్లలను ప్రేమతో ఆదరించి వారికి సామూహిక పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రులోని అసిసి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బుధవారం నిర్వహించిన సామూహిక పుట్టినరోజు వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అసిస్సి స్కూల్ వెల్ఫేర్ అండ్ సర్వీస్ కార్యక్రమంలో భాగంగా సానుభూతి పండుగ (సోషల్ వర్క్) పేరుతో నియోజకవర్గ పరిధిలోని అనాధ పిల్లలకు సామూహిక పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో అభినందనీయమని అసిస్సి పాఠశాల యాజమాన్యం చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు స్వాగతం నృత్యంతో పాటు ప్రార్థనాగీతాన్ని ఆలపించి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో 15 మంది అనాథ బాలలకు పుట్టినరోజు వేడుకలను నిర్వహించగా ముందుగా ఎమ్మెల్యే కుమార్ రాజా జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం అనాధ బాలలతో కేక్ కట్ చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా తనవంతు సాయంగా ఆర్థిక సహాయాన్ని ప్రకటించి ఈ మేరకు నిర్వాహకులకు చెక్కును అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ రోజ్, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ వల్సా సెబాస్టియన్, సిస్టర్ రాణి, శేషమణి ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, పామర్రు, ఉయ్యూరు చర్చిలకు చెందిన విచారణ గురువులు రెవరెండ్ మంద ఫ్రాంచెస్, రెవరెండ్ వరప్రసాద్ లతోపాటు నియోజకవర్గ పరిధిలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం అందరికీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# తోట్లవల్లూరులో ఇసుక కూలీల ఆందోళన



**పామర్రు జనవరి 8 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గం పరిధిలోని మండల కేంద్రమైన తోటవల్లూరులో ఇసుక కూలీలు తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారంటూ ఆందోళనకు దిగిన సంఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తోట్లవల్లూరు లోని ఇసుక క్వారీలో అనుమతి పొంది స్టాక్ పాయింట్లకు ఇసుకను తోలేందుకు కృష్ణా నదిలో ఇసుకలోడుతో వస్తున్న లారీలను కూలీలు అడ్డగించి ఆందోళన చేపట్టారు. కృష్ణా నదిలో నుండి వస్తున్న రహదారిలో లారీలు అడ్డుగా బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. కూలీలతో ఇసుక లోడు చేయవలసి ఉండగా మిషన్లు పెట్టి తమ కడుపు కొడుతున్నారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లారీలకు గ్రామస్తులు అడ్డుగా కూర్చుని తమ నిరసనను తెలియజేస్తూ మెషిన్లతో ఇసుకలోడును చేయకుండా నివారించాలని నినాదాలు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ ఎం అర్జునరాజు శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని సూచించడంతో వారు అంగీకరించి తమ నిరసనను విరమించారు. కాగా ఈ విషయంపై తహసిల్దార్ కుసుమకుమారిని వివరణ కోరగా సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, ఇరువర్గాలతో సామరస్య వాతావరణం లో చర్చిస్తున్నామని సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ ఆకస్మిక దాడులు



**నందిగామ, జనవరి 8, మేజర్ న్యూస్:** ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఎన్ఫోర్స్మెంట్ విజ యవాడ వై.శ్రీనివాస చౌదరి ఆ దేశాల మేరకు కె.వి సుధాకర్ ఇన్స్పెక్టర్ వారి ఆధ్వర్యంలో సిబ్బంది నందిగామ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల పెద్దవరం గ్రామంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో రామిశెట్టి.రాము శెట్టి.వెంకట రమణ అనే వ్యక్తులకు చెందిన 173 తెలంగాణ మద్యం బాటిల్స్‌ను స్వాధీన పరుచు కొని, కేసులు నమోదు చేసి స్టేషన్ కి అప్పగించినారు. ఈ దాడుల్లో సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ రామ శేషయ్య, సుబ్బారావు వారి సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.

# సమావేశాలకు అధికారులు గైర్హాజరు పై ఎమ్మెల్యే అసంతృప్తి




**పామర్రు జనవరి 7 మేజర్ న్యూస్ :** గ్రామాలలో సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటుచేసే మండల పరిషత్ సమావేశాలకు ముఖ్యమైన అధికారులు హాజరు కాకపోవడం పట్ల పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం తోటవల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యుడు కుమార్ రాజా వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు గైర్హాజరు కావడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై ఇప్పటికే ఎన్నో ఆరోపణలు వస్తున్నాయని వాటికి సమాధానం చెప్పాల్సిన పరిస్థితుల్లో ఆయన రాకపోవడం ఆక్షేపణీయమని పేర్కొన్నారు. గతంలో కూడా సమీక్ష చేసినప్పుడు ఆయన హాజరు కాలేదని ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదన్నారు. రైతులకు సంబంధించి ప్రస్తుత తరుణంలో ఎన్నో సమస్యలు ఉండగా వాటికి సమాధానం చెప్పేందుకు ఆ శాఖ నుండి ఒక గ్రామానికి చెందిన ఉద్యోగి రావడం ఎంత వరకు సమంజసమని, ఆయన కూడా మండలానికి సంబంధించిన సమాచారంతో రాకపోవడం విచారకరమన్నారు. ఇకనైనా అధికారులు తమ పనితీరు మార్చుకుని ప్రజలకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉండాలని, సమావేశాలకు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన సూచించారు. కాగా ఈ సమావేశంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి గ్రామపంచాయతీలకు తెలియకుండా తాము కనీసం తీర్మానం చేయకుండానే పనులు చేస్తున్నారని భద్రిరాజుపాలెం సర్పంచ్ కొక్కిలిగడ్డ హేమలత ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆశాఖ ఏపీవో సమాధానం ఇస్తూ తాము గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా ఎటువంటి పనులు చేపట్టడానికి అవకాశం లేదని, వెంటనే ఈ విషయాన్ని సంబంధిత గ్రామ క్షేత్ర సహాయకుడుతో మాట్లాడి సమాచారం ఇస్తానన్నారు. మరోసారి ఇటువంటి పొరపాటు జరగకుండా చూస్తారని తెలిపారు. అలాగే విద్యుత్తు, సాగునీరు, విద్య తదితర అంశాలపై జరిగిన సమీక్షల సందర్భంగా తమ గ్రామాలలో ఉన్న సమస్యలను పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకురాగా వాటిని త్వరలోనే పరిష్కారం చేస్తామని ఆయా శాఖల అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యుడు జొన్నల రామమోహన్ రెడ్డి, తహసిల్దార్ కుసుమకుమారి, ఎండిఓ కేఏఎస్ రవికాంత్ లతోపాటు ఎంపిటిసి సభ్యులు, పలు గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నందిగామలో 25 లక్షల విలువచేసే గంజాయి స్వాధీనం







**నందిగామ, జనవరి 8, మేజర్ న్యూస్:** నందిగామ డివిజన్ పరిధిలో రూ. 25 లక్షల విలువ చేసే గంజాయి, రెండు కార్లను నందిగామ సబ్ డివిజన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం నందిగామ ఎసిపి కార్యాలయంలో 200 కేజీలు గంజాయి, రెండు కార్లు ను విలేకరుల సమావేశం లో బహిరంగ పరిచారు. విజయవాడ డిసిపి మహేశ్వర రాజు మాట్లాడుతూ పక్క సమాచారంతో పోలీస్ నిఘా పెట్టగా గంజాయి వాహనాలను గుర్తుతెలియని వ్యక్తులు వదిలి వెళ్లారని తెలిపారు. డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంతో పని చేస్తున్నామని రూరల్ డిసిపి కే యం మహేశ్వర రాజు తెలిపారు. గంజాయి, మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చి దిద్దే కార్యక్రమంలో భాగంగా యన్టీఆర్ జిల్లా పరిధిలో టెక్నాలజీని ఉపయోగించి మంగళవారం నాడు నందిగామ సబ్ డివిజన్ పోలీసులు రూ. 25 లక్షల విలువ చేసే రెండు వందలు కేజీల గంజాయితో పాటు రెండు కార్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని విజయవాడ రూరల్ డిసిసి మహేశ్వర రాజు తెలిపారు. బుధవారం నందిగామ ఎసిపి ఎబిజీ తిలక్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసిన పట్టుబడిన గంజాయి, కార్లను మీడియా ముందు ప్రవేశపెట్టారు. విజయవాడ సిపి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు రాబడిన సమాచారం ప్రకారం కీసర టోల్ ప్లాజా వద్ద, గట్టు భీమవరం టోల్ ప్లాజా వద్ద వహనాల తనిఖీ చేప్పినట్టు తెలిపారు. ఈ వాహనాల తనఖీలలో ఒక వాహనం కీసర టోల్ ప్లాజా వద్ద తప్పించుకొని హైదరాబాద్ వైపు వేళ్తుండగా డ్రోన్ కెమెరా ఉపయోగించి గట్టు భీమవరం వద్ద అడ్డగించేందుకు ప్రయత్నించగా కారును యు టర్న్ తీసుకుని నిందితులు గౌరవరం వద్ద పోలాలలో వదిలి పరారీ అయినట్లు తెలిపారు. అనంతరం కారును తనిఖీ చేయగా కారులో 80 కేజీల గంజాయి దొరికినట్లు తెలిపారు. అయితే రెండవ కారు కీసర టోల్ ప్లాజా దాటిన తరువాత నందిగామ పరిసర ప్రాంతాలలో కనిపించకుండా పోయిందని, దీనిని హైవే పై ఉన్న సిసి కెమెరాలు, డ్రోన్ ల సహాయంతో అంబారుపేట దగ్గర రియల్ ఎస్టేట్ వెంచర్ లో ఉన్నట్లు తెలుసుకుని అక్కడికి వెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నందిగామ ఎసిపి ఎబిజీ తిలక్, నందిగామ పట్టణ సిఐ వైవిఎల్ నాయుడు, నందిగామ ఎంఆర్ఓ సురేష్ బాబుతో వెళ్లి పరిశీలించగా కారులో సుమారు 120 కేజీల గంజాయి దొరికినట్లు తెలిపారు. అయితే రెండు కార్లు లో ఉన్న నిందితులు పరారీ అయినట్లు తెలిపారు. ఇప్పటికే నిందితులను పట్టుకునేందుకు నాలుగు టీంలను ఎర్పాటు చేసినట్లు డిసిసి మహేశ్వర రాజు తెలిపారు. ఈ సమావేశంలో నందిగామ సిఐ నాయుడు, నందిగామ రూరల్ సిఐ చవాన్, జగ్గయ్యపేట సిఐ వెంకటేశ్వరరావు లతో పాటు చందర్లపాడు ఎస్ఐ దుర్గ మహేశ్వరరావు, నందిగామ ఎస్ఐ అభిమన్యు, జగ్గయ్యపేట ఎస్ఐ వెంకటేశ్వరరావు, చిల్లకల్లు, వత్సవాయి, పెనుగంచిప్రోలు ఎసైఐలు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఖో-ఖో వరల్డ్ కప్ చీఫ్ రిఫరీగా మడకా ప్రసాద్



**గుడివాడ, మేజర్ న్యూస్ :** న్యూఢిల్లీలో ఈ నెల 13 నుంచి జరిగే మొట్టమొదటి ఖో-ఖో వరల్డ్ కప్‌కు చీఫ్ రిఫరీగా గుడివాడ పట్టణానికి చెం దిన రాష్ట్ర ఖో-ఖో సంఘం రిఫరీస్ బోర్డు కన్వీనర్ మడకా ప్రసాద్‌ను నియమిస్తూ జాతీయ ఖో-ఖో సమాఖ్య సమాచారం అందించిందని రాష్ట్ర ఖో-ఖో సంఘం కార్యదర్శి ఎం. సీతారా మిరెడ్డి తెలిపారు. ప్రసాద్ ఇప్పటికే ఏషియన్, సౌత్ ఏషియన్, జాతీయ క్రీడల్లో ఖో-ఖో న్యాయ నిర్ణేతగా వ్యవహరించారని ఆయన పేర్కొన్నారు. మడకా ప్రసాద్ అంతర్జాతీయ పోటీలకు రిఫరీగా నియమితం కావడంతో గుడివాడ అధికార, అనధికార ప్రముఖులు, పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## మంత్రి నారాయణకు జర్నలిస్టుల సన్మానం

**నందిగామ, జనవరి 8, మేజర్ న్యూస్:** ఆంధ్రరాష్ట్ర రాజధాని అమరావతిని ప్రపంచంలోనే అత్యత్తమ రాజధానిగా చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యలో రాజధాని పనులు పరుగులు పెడుతున్నాయని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణను ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు, అసోసియేషన్ అఫ్ ప్రింట,బ్రాడ్ కాస్టింగ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు, పల్లెక్రాంతి దినపత్రిక స్టేట్ బ్యూరో పి.మీరా హుస్సేన్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించారు, తిరుమల శ్రీవారి క్యాలెండర్,2025స్వామివారి డైరీని అందజేశారు. జర్నలిస్టుల స్థితి,గతులు, తదితర అంశాలపై మంత్రితో చర్చించారు, అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టులకు మంచి చేసే అలోచనలో



రాష్ట్రప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలే రూపొందిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా కృషి చేస్తున్నామని మంత్రి నారయణ వివరించారు. ఈ కార్యక్రంలో జర్నలిస్టులు పఠాన్ సైదాఖాన్, అన్నవరపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ పై అవగాహన అవసరం

### ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో రోడ్డు సేఫ్టీ నెల కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ పోలీసులు ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ అవగాహన సదస్సులను నిర్వహిస్తూ వస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం రమేష్ హాస్పటల్ దగ్గర ఉన్న ఐటీఐ కాలేజీ విద్యార్థులకు వారి కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ అవగాహన సదస్సులో 5వ ట్రాఫిక్ సీఐ రవి కుమార్ మాట్లాడుతూ నగరంలో నిర్వహిస్తున్న నో హెల్మెట్ నో ఎంట్రీ గురించి, హెల్మెట్ ప్రాముఖ్యత గురించి, ఆన్‌లైన్ లో చలానాలు ఎలా చెల్లించాలో, మోటారు వాహన చట్టం గురించి, 18 సంవత్సరాల తర్వాత డ్రైవింగ్ లైసెన్స్ ఎలా పొందాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో సీఐతోపాటుగా ఎస్ఐ జి.వి.ఎన్.కుమార్ కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.




## నేటి దినపత్రిక సూర్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఏసీపీ

**నందిగామ,, జనవరి 8, మేజర్ న్యూస్:** నేటి దిన పత్రిక సూర్య – 2025 క్యాలెండర్‌ను నందిగామ డివిజనల్ ఏసిపి ఏ బి జి తిలక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తిలక్ మాట్లాడుతూ, నేటి దినపత్రిక సూర్య విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశా నిర్దేశం చేస్తుందన్నారు. సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని, వీటికి స్వేచ్ఛ ముఖ్యమన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఏసిపి అన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సంకోచంగా వార్తలు రాసి నిజా నిజాలను నిగ్గు తేర్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ప్రభు త్వం –ప్రజలకు మధ్య వారధి పత్రికలని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరువేయడంలో వాటి పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేటి దినపత్రిక సూర్య జిల్లా మేనేజర్, స్టాఫ్ రిపోర్టర్ ఎం.ఏ. ఖాజా మొహిద్దిన్, పాత్రికేయులు ఖాసీం, గఫార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలను కొత్త తరాలకు తెలిజేసేందుకు సంక్రాతి సంబరాలు



**హనుమాన్ జంక్షన్, జనవరి 8, మేజర్ న్యూస్ :** గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలను కొత్త తరాలకు తెలిజేసేందుకు సంక్రాతి సంబరాలు నిర్వహిస్తున్నామని మమతల పందిరి సేవా సమితి అధ్యక్షులు లంక రమేష్ అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర కృష్ణా జిల్లా, మమతలపందిరి సేవా సమితి సంయుక్త అద్వర్యంలో యువ జన వారోత్సవాల్లో భాగంగా ఈనెల తొమ్మిదవ తారీఖున వీరవల్లి గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ దగ్గర సంక్రాతి సంబరాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 8 గం లకు నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతాయని, ముగ్గుల పోటీలు వంటి వివిధ రకాలైన ఆటల పోటీలు, అలాగే మమతల పందిరి అద్వర్యంలో గత సంవత్సరం సీమంతం జరుపుకున్న మహిళల చిన్నారులకు భోగిపళ్లు కార్యక్రమాలు, మమతల పందిరి సేవా సమితి కుట్టు శిక్షణలో ఉన్న మహిళలు స్టిచ్చింగ్ చేసిన వస్త్రాల ప్రదర్శన జరుగుతాయని అని లంక రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ఆహ్వానితులే అని, అందరు పాల్గొని జయప్రదం చేయాలని, ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఫోన్ నెంబర్ 95815 11257 కి సంప్రదించవలసినదిగా ఆయన కోరారు.

## కలంకారీ క్లస్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు



**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణంలో కలంకారి క్లస్టర్ ఏర్పాటుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్లో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్,కలంకారి ఆర్టిజాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ను కలిసి కలంకారి క్లస్టర్ గురించి చర్చించారు. ఈ నేపథ్యంలో కలం కార్యక్రమం స్టార్ ఏర్పాటుకు కావలసినటువంటి భూమిని రెండో తేదీన జిల్లా కలెక్టర్ పెడనలో పరిశీలించగా ఈరోజు శాసనసభ్యుని ఆధ్వర్యంలో కలంకారి ఆర్టిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి క్లస్టర్ ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆర్ వెంకట్రావును ఆదేశించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర బీసీ సంక్షేమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, పెడన కలంకారి ఆర్టిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బళ్ళ ప్రసాద్, కార్యదర్శి జంపాన శ్రీనివాస్,అడ్వైజర్ రవి, తాసిల్దారు కె.అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చట్టరీత్యా కోడిపందాలు నేరం



**కంచికచర్ల జనవరి 8 మేజర్ న్యూస్ :** కోడి పందాల నిర్వహణపై నాలుగు శాఖల సంయుక్త సమావేశం బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సంయుక్త సమావేశంలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, పోలీస్, పశు సంక్షేమ శాఖ అధికారులతో కమిటీ ఏర్పరచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పి జాహ్నవి మాట్లాడుతూ కోడిపందాల నిర్వహణ చట్టరీత్యా నేరమని, హైకోర్టు జారీచేసిన ఉత్తర్వులను అనుసరించి వ్యవహరించాలని తెలిపారు. సెక్షన్ 10 ఆంధ్రప్రదేశ్ గ్యాంబ్లింగ్ యాక్ట్ ప్రకారం, సెక్షన్ 34 జంతు హింస నివారణ చట్టం ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కంచికచర్ల మండల ప్రజలకి ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో లక్ష్మి కుమారి ఈవో పి ఆర్ డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక అభివృద్ధికి విరాళాలు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి హిందూ స్మశానవాటిక అభివృద్ధికి పలువురు బీసీ (గౌడ) సంఘ ప్రముకులు విరాళాలను మన కోసం మనం ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ డిఆర్కె. ప్రసాద్కు అందచేశారు. వేముల అర్జునరావు రూ. 50వేలు, వేముల వెంకటేశ్వరరావు రూ. 10వేలు, వేముల వెంకట భాస్కరరావు రూ. 10వేలు, వేముల వేణు రూ. 10వేలు, వీరంకి రంగారావు రూ. 10వేలు, కారంకి ఫణి రూ. 10వేలు మొత్తంగా లక్ష రూపాయలను తమవంతు సహాయంగా స్మశానవాటిక అభివృద్ధి కోసం అందించారు. దాతలకు డిఆర్ కె. ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ సౌకర్యాలపై వారికున్న బాధ్యతల పట్ల అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పీఆర్ ఏఈ వేముల శేషగిరిరావు, దాతలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో సరుకుల పంపిణీ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెం సచివాలయ కార్యదర్శి దీవి పద్మావతి - మాదివాడ రాము దంపతులు స్థానిక సీయోను వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు వితరణగా అందచేశారు. వృద్ధులకు రోజువారీ అల్పాహారం, భోజనం తయారుచేసేందుకు వీలుగా బియ్యం, కూరగాయలు, సరుకులను ఆశ్రమ నిర్వాహకులు శీలం భాస్కరరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చల్లపల్లి సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పిస్తోందని చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు అన్నారు. బుధవారం స్థానిక ఇస్లాం నగర్ లోనమోదు కార్యక్రమం జరిగింది. సామాన్య ప్రజలు సైతం స్వచ్ఛంధంగా టీడీపీ సభ్యత్వం తీసుకుంటున్నారని అన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు ప్రమాద భీమా చేయించటం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు మోర్ల శివ, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ నబీఘోరీ, వార్డుసభ్యుడు షేక్ సిలార్, కారంకి సతీష్, కారంకి ఫణికుమార్, అష్ఫక్ అలీ తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారుల జీవనోపాధికి ప్రభుత్వం చర్యలు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కోసం కృష్ణానదిలో భారీసంఖ్యలో చేప పిల్లల్ని విడుదల చేస్తున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద ఆయన బుధవారం గంగపుత్రులతో కలసి చేపపిల్లలను కృష్ణానదిలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ కృష్ణానదిలో మత్స్యసంపదను పుష్కలంగా పెంపొందించే క్రమంలో ప్రతి ఏడాది మత్స్యశాఖ ద్వారా చేపపిల్లలను విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల కృష్ణానదికి వచ్చిన వరదల ఉధృతికి నదిలో మత్స్యసంపద ఎంత ఉందో ఇతమిద్ధంగా తెలియదన్నారు. మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ముందడుగు వేసేలా ప్రోత్సాహం అందిస్తోందన్నారు. కృష్ణానది చేపలు అంటే ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతారన్నారు. ఈ చేపల ఉత్పత్తి స్థానికంగా చేపల వినియోగాన్ని పెంచుతుందన్నారు. ఎక్కువ పోషక విలువలు కలిగిన చేపలు ఆహారంగా7.5 లక్షల చేపపిల్లలను కృష్ణానదిలో విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. 7.5 లక్షల చేప పిల్లలలో సుమారు 70 శాతం బ్రతుకుతాయని అన్నారు. 70 శాతం బ్రతికితే 5.25 లక్షల చేప పిల్లలు '7' నెలలలో 5.25 లక్షల కేజీలుగా ఎదుగుతాయన్నారు. దీని ద్వారా ఒక కేజీ చేప ఏ100రూపాయలకు గాను రూ. 5.25 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. తద్వారా మత్స్యకార రంగంపై, చేపల వేటపై ఆధారపడిన సుమారు 5 వేల మత్స్యకారులకు జీవనోపాధి లభిస్తుందన్నారు. ఇబ్రహీంపట్నం ఫెర్రి వద్ద ఫిష్ మార్కెట్ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. పవిత్ర సంగమం పూర్వవైభవానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. కొండపల్లి మున్సిపాలిటీకి కూడా త్వరలో పాలకవర్గం ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కొండపల్లి మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను కూడా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. వైసీపీకి సభ్యత్వమే లేనప్పుడు ప్రత్యేకంగా రాజీనామాలు సమర్పించాల్సిన అవసరం లేదని మీడియా సోదరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎన్డీఏ కూటమి పాలన నచ్చి వైసీపీకి రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించి, వారంతా టీడీపీలో చేరినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు మార్గాన్ని చాటిద్దాం - పరమత సహనం పాటిద్దాం...

### ఆర్చ్ బిషప్ డాక్టర్ జోషువా డానియల్

**కృత్తివెన్ను జనవరి 8 మేజర్ న్యూస్ :** ఈ లోకంలో క్రీస్తు మార్గాన్ని చాటుతూ అలాగే పరమత సహనం కలిగి జీవిద్దామని సిజే ఏసి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్చ్ బిషప్ డాక్టర్ జాషువా డానియల్ అన్నారు. బుధవారం ఓర్లగొంది తిప్ప బెతేస్థ ప్రార్థన మందిరంలో పాస్టర్ సన్నీ జోసఫ్ అధ్యక్షతన సిజెఏసి సౌత్ జోనల్ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణ జిల్లాల నుంచి అనేకమంది సేవకులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఆర్చ్ బిషప్ డాక్టర్ జాషువా డానియల్ పాల్గొని దైవ సందేశాన్ని అందించారు. ప్రతి ఒక్కరు క్రీస్తు చూపిన మార్గంలో పయనిస్తూ ఇతర మతాల వారిని గౌరవించాలని కోరారు. ఈ మధ్యకాలంలో అనేకచోట్ల ప్రార్థన మందిరాలపై దాడులు జరుగుతున్నాయని వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పొరుగువారి యెడల ప్రేమ క్షమాగుణం కలిగి ఉండాలని క్రీస్తు బోధలు చెబుతున్నాయని క్రైస్తవులు అలాగున జీవించాలని పేర్కొన్నారు. భారతదేశంలో మత స్వేచ్ఛ అనేది రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన హక్కు అన్నారు. క్రీస్తు ఒక మతానికి చెందిన వ్యక్తి కాదని ఆయన అందరి కొరకు తన ప్రాణాన్ని పెట్టి మరణించి తిరిగి లేచిన మహనీయుడని కొనియాడారు క్రీస్తు మార్గం మోక్షానికి మార్గమని



తెలిపారు. దేశ ప్రజల సౌభాగ్యం కోసం ప్రార్థించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు మనలను పరిపాలించే నాయకులు, అధికారుల కోసం నిత్యం ప్రార్థించాలన్నారు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా అధ్యక్షులు పాస్టర్ ఆర్ యిర్మీయా, కృష్ణాజిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్. ఐజక్, కృత్తివెన్ను మండలం ప్రెసిడెంట్ బి. ఆనంద్, పెడన నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. సన్నీ జోసెఫ్, ఎస్. రూబేను, డి. సంసోన్ రాజు, రాష్ట్ర సి జేఏసీ ఈసీ మెంబర్స్ తదితరులు పాల్గొనడం జరిగినది పలువురు సేవకులు, సేవకురాంఢ్రు విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాంతులతో వెలుగు కార్యాలయంలో సంక్రాంతి శోభ



**కంచికచర్ల జనవరి 8 మేజర్ న్యూస్ :** నూతన కాంతులతో వెలుగు కార్యాలయంలో సంక్రాంతి శోభ సంతరించుకుందని ప్రభుత్వ విప్ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తంగిరాల సౌమ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల ఏర్పాటు ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనని అభివర్ణించారు. కోటి సభ్యులు ఉన్న సంఘం ఏదైనా ఉంది అంటే అది ఒక్క డ్వాక్రా సంఘాలేనని స్పష్టం చేశారు. అన్ని రంగాలలో మహిళలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాలకు పూర్వవైభవం తీసుకొచ్చి మహిళా అభివృద్ధిని మరింత పటిష్ట పరిచే దిశగా పనిచేస్తామని ఉద్బోధించారు. కొద్దిపాటి చదువులు తో ఉన్న మహిళలలో పొదుపు శక్తిని చంద్రబాబు పెంచారన్నారు. ముందుగా వెలుగు కార్యాలయం ముగ్గుల పోటీలు నిర్వహించారు. రంగు రంగుల రంగవల్లులతో మహిళలు అందమైన ముగ్గులు వేస్తూ, ఆటలు ఆడుతూ

### మండలంలో సంక్రాంతి పండగ సంబరం మొదలైంది

### విప్ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య

పండగకు ముందే కొత్త శోభను తీసుకు వచ్చారు. నందిగామ ఎమ్మెల్యే తంగిరాల హాజరు కావడంతో మరింత ఎక్కువగా సందడి వాతావరణం సంతరించుకుంది. సౌమ్య డ్వాక్రా మహిళలతో వెలుగు సిబ్బంది తో కలిసి పాల్గొనడంతో సంబరాలు అంబరాన్ని తాకాయి. మహిళలకు ముగ్గుల పోటీలు కొన్ని రకాల ఆటలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి కుమారి, ఈఓపిఆర్డి శ్రీనివాస్, మండల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, వేమా బాబు, పేరకలపాడు సర్పంచ్ మన్నే సాత్విక, మండల సమాఖ్య అధ్యక్షురాలు అరుణ, ఏపీఎం శ్రీనివాస్, సీసీలు స్రవంతి, శేషారాణి, సుమతి, బుక్ కీపర్లు, వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు వ్యతిరేక విధానాలపై పోరాడాలి

## ఐజేయూ అధ్యక్షుడు కే.శ్రీనివాస్ రెడ్డి






**విజయవాడ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న జర్నలిస్టు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి పోరాడాలని ఐజేయూ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణా మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి పిలుపు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడిగా ఐవి సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లోని అంబటి ఆంజనేయులు వేదికపై బుధవారం జరిగిన కార్యక్రమంలో కే.శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు చట్టాన్ని రద్దు చేయడంతో జర్నలిస్టులకున్న కొద్దిపాటి వేతన భద్రత కూడా లేకుండా పోయిందని, గత పదిహేనేళ్లుగా కొత్త వేజ్ బోర్డును నియమించకపోవడంతో పాత వేతనాలే అమల్లో ఉన్నాయని ఆయన అన్నారు. సెంట్రల్ ప్రెస్ అక్రెడిటేషన్ కమిటీని రద్దు చేసారని, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్వయం ప్రతిపత్తిని నీరుకార్చారని, శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి ప్రభుత్వం కేటాయించిన భూమి విషయంలో సుప్రీంకోర్టు వ్యతిరేక తీర్పు చెప్పడం విచారకరమని, న్యాయవ్యవస్థలో కూడా జర్నలిస్టులపై ప్రతికూల భావనలు వ్యక్తం కావడం బాధాకరమని అన్నారు. జర్నలిస్టుల భద్రతకు ప్రజలు రక్షణ కల్పించాలి తప్ప ప్రభుత్వాల నుండి ఆశించవద్దని శ్రీనివాసరెడ్డి హితవు చెప్పారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవడానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పదివేలమంది సభ్యులున్న ఏపీయూడబ్ల్యూజే ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగడం హర్షణీయమని అన్నారు. ఐవీ సుబ్బారావును రెండోసారి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై శుభాభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ వృత్తి గౌరవం పెంచుకునే విధంగా పనిచేయాలని కోరారు.రెండు తెలుగు రాష్ట్రాలలో రెండు ప్రెస్ అకాడమీలు ఏర్పడటానికి గతంలో యూనియన్ చేసిన కృషి కారణమని అన్నారు. నేడు జర్నలిజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకోవాలన్నారు. యాజమాన్యాల ధోరణులవల్ల మీడియా విశ్వసనీయత దెబ్బతిన్నదని అన్నారు. సోషల్ మీడియా లేకపోతే ప్రజలకు అర్ధ సత్యాలు, అవాస్తవాలు మాత్రమే చేరి ఉండేవన్నారు. రానున్న రోజుల్లో సోషల్ మీడియా మరింత బలోపేతం అవుతుందని, అయితే అందులో తప్పు చేసేవారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా వ్యవహరించదని భావిస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఏ.పి.యు. డబ్ల్యు.జే. రాష్ట్ర అధ్యక్షునిగా ఐ.వి.సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తొలుత ఎన్నికల అధికారి డి.సోమసుందర్ ప్రకటించారు. ఆమేరకు ఎన్నికల ధృవీకరణ పత్రాన్ని ఐవి సుబ్బారావుకు అందచేసారు. అధ్యక్షులుగా ఎన్నికైన ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ తాను రెండోసారి ఎన్నికయ్యేందుకు మద్దతు తెలిపిన జర్నలిస్టులకు, ఐజేయు, ఏపీయూడబ్ల్యూజే నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో క్లిష్ట సమయంలో చాలామంది వృత్తిపై గౌరవంతో పనిచేశారని, గత పది సంవత్సరాల నుండి జర్నలిస్టులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందనిచెప్పారు.యూనియన్ కృషితో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు సాధించుకోవడం జరిగిందని చెప్పారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో యూనియన్ పోరాడుతుందని చెప్పారు. ఈ సమయంలో యూనియన్ నేత అంబటి ఆంజనేయులు లేకపోవడం చాలా దురదృష్టకరమని చెప్పారు. ఏపీయూడబ్ల్యూజే ప్రధానకార్యదర్శి చందు జనార్ధన్ మాట్లాడుతూ యూనియన్ సాధించిన విజయాలను వివరించారు. ఐజేయు జాతీయ కార్యదర్శి డి సోమసుందర్ మాట్లాడుతూ 67 ఏళ్లుగా యూనియన్ కొనసాగుతుందంటే సమిష్టిగా పనిచేయడం వల్లే సాధ్యం అయ్యిందన్నారు. ఐజేయు కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన ఐవీ సుబ్బారావు అలంకారప్రాయంగా పనిచేసే వ్యక్తి కాదని చెప్పారు. నిత్యం సమస్యలపై పోరాడే సమర్థత గల వ్యక్తని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి మాట్లాడుతూ 2019 వరకు జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలు అందాయని గత వైసిపి పరిపాలనలో అన్ని నిలుపుదల చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐజేయు కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కూన అజయ్ బాబు, కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు, దారం వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. జయరాజు, రాష్ట్ర యూనియన్ నాయకులు ఎ.జయప్రకాష్, కే. మాణిక్యరావు, రామసుబ్బారెడ్డి, సామ్నా ప్రధానకార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, ప్రెస్ క్లబ్ కార్యదర్శి డి నాగరాజు, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయభాస్కర్, పాల్గొన్నారు. అధ్యక్ష ఎన్నిక ప్రకటన కార్యక్రమానికి 26 జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, జిల్లా శాఖల నాయకులు తరలివచ్చారు.

# ఆడపిల్లలను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రధానోపాధ్యాయులు**
**కె.మహాలక్ష్మి**







కృష్ణలంక, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా బేటి సమాన్ (రెస్పెక్ట్ గర్ల్స్) అనే కార్యక్రమంని నిర్వహించి ఆడపిల్లలను రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేస్తూ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ కంటికి రూపం, మమతకు అపురూపం, గుండెకు ఆడపిల్లే మణిదీపం... ఆడపిల్లలను గౌరవిస్తే అమ్మను, భారతమాతను దేశాన్ని గౌరవించినట్లేనన్నారు. ఆడపిల్లలను రక్షించుకొని మన సమాజాన్ని మనం కాపాడుకోవాలని, మన పురాణాలలో ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని ఆర్యోక్తి అన్నారు. భారతదేశం పరాయి స్త్రీలని మాతృమూర్తితో సమానంగా గౌరవించే సంస్కృతికి పెట్టింది పేరని, ఆడ పిల్లలపై జరుగుతున్న దాడులు చట్టాలు ఎన్ని తెచ్చిన మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అన్యాయం, అక్రమాలు ఒత్తిడిలో అనుక్షణం మానసికంగా నలగిపోయే సామాజిక వివక్షత, అణచివేత, చులకన భావం మొదలైన అంశాలను నివారించినప్పుడు.. మాత్రమే బాలికలకు రక్షణ లభిస్తుందని ఉద్ఘాటించారు. విద్యార్థులు నృత్యాలు, స్కిట్ ద్వారా ప్రదర్శించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఈజియం యం.మురళి కృష్ణ, ఆర్ ఐ.జె రాజేష్ బాబు, ఇన్ చార్జులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదలకు ప్రభుత్వం కేటాయించిన గృహాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించండి..



## గుంటుపల్లిలో జరిగిన గ్రామసభలో ఇబ్రహీంపట్నం తహసీల్దార్‌కు అర్జీ సమర్పించిన లబ్ధిదారులు

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** గుంటుపల్లి గ్రామంలో జరిగినటువంటి గ్రామసభలో తమ గృహాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించండి అని ఇబ్రహీంపట్నం మండల తహసిల్దార్ వారికి అర్జీ సమర్పించిన అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీ వాసులు. 1978 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు అయిన షెడ్యూల్ కులాల పేదలకు 0.03 సెంట్ల స్థలం చొప్పున 140 కుటుంబాలకు కేటాయించి అందులో గృహాలు నిర్మించి బి ఫారం పట్టాలు ఇచ్చారు నాటి నుండి నేటికీ 46 సంవత్సరాలు అయినా కూడా ఆ గృహాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించలేదు దీని కారణంగా ఎంతోమంది పేదలు వారి అవసరాలైనటువంటి పిల్లల చదువులకు, వారి ఆడ బిడ్డల వివాహాలకు అవసరం నిమిత్తం బ్యాంకులకు రుణం కొరకు వెళ్లగా వారు రిజిస్ట్రేషన్ లేని కారణంగా తిరస్కరించడం జరుగుతుంది కావున ప్రభుత్వం వారు ఇప్పటికైనా మా పిల్లల భవిష్యత్తు కొరకు ఆ గృహాలకు సంపూర్ణ సర్వ హక్కులతో కూడిన రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించమని అర్జీ సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెంటపల్లి శ్యామ్, చాటగడ్డ నరసింహస్వామి, నూతులపాటి కృపావరం, పల్లా వెంకటేశ్వరరావు, చాట్రగడ్డ రవికాంత్, సిరియాల జానేసు, పల్లా మోహన్ రావు, దొప్పల శౌరి, బట్టు రాజ్ కుమార్, దొప్పల ఆరోగ్య స్వామి, దండా బత్తిన విజయరత్నం, బాజా థామాస్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999